జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 7, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

## తెలంగాణకు చెందిన రాకేష్ ఆర్నె మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్‌గా గెలవడం రాష్ట్రానికి గర్వకారణం



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మిస్టర్ ఇండియా 2025 టైటిల్ విన్నర్‌గా తెలంగాణ యువకుడు రాకేష్ ఆర్నె

రాకేష్ ఆర్నెను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

4లో..




# ఎన్నికల విధులు బాధ్యతగా..
# సమన్వయంతో పని చేయాలి

## - ఎన్నికల నిర్వహణలో నోడల్ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజా జ్యోతి): ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయ గా పని చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబందించి , రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకకు ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధనల పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల

వివరాలు 9లో..

## గోవా గార్డియన్స్ పై కొచ్చి బ్లూ స్పైకర్స్ విజయం

### -ఉత్కంఠ భరితంగా ప్రైమ్ వాలీబాల్ లీగ్ నాలుగో సీజన్

హైదరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) : ఆర్‌ఆర్ కేబుల్స్ ప్రైమ్ వాలీబాల్ లీగ్(పీవీఎల్) నాలుగో సీజన్‌లో కొచ్చి బ్లూ స్పైకర్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన ఐదు సెట్ల పాటు నువ్వానేనా అన్నట్లు సాగిన థ్రిల్లర్‌లో కొచ్చి జట్టు 3%-%2(11-15, 17-15, 15-13, 10-15, 15-10) తేడాతో గోవా గార్డియన్స్‌పై గెలుపొందింది. కొచ్చి ఆటగాడు



6 లో..

## మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ
# అధికారంలోకి వచ్చింది

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్

6 లో..



# ఐఐఎంసి కళాశాలలో 12వ తెలుగు వెలుగు సమాఖ్య సమావేశం




**లకిడికపూల్ అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఐఐఎంసి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమం12వ సమావేశం ఎం.వి.ఆర్.ఫౌండేషన్ సంస్థతో కలిసి లకిడికాపూల్ లోని ఐఐఎంసి కళాశాల సభా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఆచార్య ఫణీంద్ర మాట్లాడుతూ తెలుగు భాషా సాహిత్యాలను ప్రపంచ వ్యాప్తి చేయాలనే ఉద్దేశంతో తెలుగు వెలుగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలుపుతూ ఇప్పటివరకు మొత్తం 38 సంస్థలు తమతో కలిసి తెలుగు వెలుగు కార్యక్రమాలను నిర్వహించడానికి ముందుకు వచ్చాయని తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ నవలా రచయిత విహారి మాట్లాడుతూ నవలా రచనలోని సామాజిక అంశాలనుతెలియజేస్తూ యువ భారతి సంస్థ అంటే క్రమశిక్షణకు మారుపేరని,గత 62 సంవత్సరాలుగా తెలుగు భాష వ్యాప్తి కోసం ఎన్నో సాహిత్య కార్యక్రమాలను యువతలో మానసిక అభివృద్ధిని పెంపొందించడం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేశారు.ప్రధాన వక్త మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి కవి సామ్రాట్ విశ్వనాథ వారి తెలుగులో మొదటి జ్ఞానపీఠ పురస్కారం పొందిన శ్రీమద్రామాయణ కల్పవృక్షం కావ్య సమాలోచనం చేస్తూ విశ్వనాథవారు తన కావ్యంలో వాల్మీకి ఆత్మను ఆవిష్కరింప చేసిన విధంను వారి తెలుగు అనువాద ప్రతిభా పటిమను విశ్లేషించారు. మరో వక్త కస్తూరి మురళీ కృష్ణ కె.ఎం.మున్షీ రచన అనువాదం నిజాం పాలనలో చివరి రోజులు నా హైదరాబాద్ జ్ఞాపకాలు గ్రంథంను పరిచయం చేస్తూ అప్పటి తెలంగాణా ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులను వివరించారు. అనంతరం ఆత్మీయ అతిథి ఐ ఐ ఎం సి కళాశాల ప్రాచార్యులు కూర రఘువీర్ మాట్లాడుతూ తెలుగు భాషా వ్యాప్తికై మా కళాశాల కూడా ఇటీవల సాహితీమూర్తుల సాహిత్య సమాలోచన ఒకరోజు జాతీయ సదస్సును కనీ విని ఎరుగని రీతిలో నిర్వహించామని తెలియజేశారు. ఆ జాతీయ సదస్సుకు సంబంధించిన వ్యాస సంగ్రహ సంకలనాలను సభకు విచ్చేసిన సాహిత్య అభిమానులందరికీ అందజేశారు. మరో ఆత్మీయ అతిథి ఎం.వి.ఆర్. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ యువ భారతి సంస్థతో కలసి తెలుగు భాషా వ్యాప్తికై వినూత్నంగా రూపొందించిన తెలుగు వెలుగు కార్యక్రమంలో మా సంస్థ కూడా భాగస్వామ్యం కావడం అదీను వార్షిక సమావేశానికి వారితో కలిసి పని చేయడం మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని తెలియజేశారు. అనంతరం యువభారతి వ్యవస్థాపక సమావేశ కర్త, ఐ ఐ ఎం సి కళాశాల చైర్మన్ ఆచార్య వంగపల్లి విశ్వనాథం మాట్లాడుతూ యువభారతి తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక హార్థిక సహకారం అందజేస్తున్న సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఈనాటి అతిథులను సత్కరించారు. మేము నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రతినెల అధిక సంఖ్యలో అభిమానులు రావడం ఆనందం కలిగిస్తుందని, మా కార్యక్రమాలు యూట్యూబ్ లో కూడా యువభారతి అనే ఛానల్ ద్వారా ప్రసారమౌతాయని తెలియజేశారు. యువ భారతి ప్రచురించే పుస్తకాలను కూడా యువభారతి లింకు ద్వారా ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీడిగుంట వెంకట్రావు, అమాతి రవీంద్ర, నారాయణ రెడ్డి, నవీన్ ఐ ఐ ఎం సి కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు ఇ.రామకృష్ణ, ఇతర యువభారతి సభ్యులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

# పార్టీ సంస్థ గత కమిటీలపై దృష్టి సాధించాలి

## - రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)**:రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ సంస్థ గత కమిటీలపై దృష్టి సాధించాలని కోరిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డికేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపుపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ,పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్.శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మసీదు బండ కార్యాలయంలో ఈరోజు డివిజన్ కమిటీలు, మోర్చా కమిటీలు,బూత్ కమిటీలు మరియు శక్తి కేంద్రాల ఏర్పాటు, పూర్తి స్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...పార్టీ బలోపేతం దిశగా ప్రతి బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం అత్యంత ప్రాధాన్యతతో జరగాలి. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి. శక్తి కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర పథకాల సమాచారాన్ని చేరవేయడం,కొత్త ఓటర్లను ఆకర్షించడం, మరియు ప్రతి డివిజన్లో సక్రమమైన సమన్వయంతో పని చేయడం అవసరం. ప్రతి బాధ్యతదారుడు సమయానికి లక్ష్యాలను చేరుకోవాలి. పార్టీ విస్తరణ కోసం క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,మూల అనిల్ గౌడ్, ఉపాధ్యక్షురాలు స్రవంతి, కార్యదర్శులు దుర్గాప్రసాద్,మాణిక్ రావు, కోశాధికారి కృష్ణంరాజు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సోనాలికా ట్రాక్టర్ గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది

## - 20,786 ట్రాక్టర్ల అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)**: భారతదేశ నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్, సోనాలికా ట్రాక్టర్స్,తన హెవీ-డ్యూటీ, టెక్నాలజీ-ఆధారిత ట్రాక్టర్లతో దేశవ్యాప్తంగా రైతులకు మరోసారి పండుగ ఉత్సాహాన్ని తెచ్చిపెట్టింది, సెప్టెంబర్ 2025లో 20,786 ట్రాక్టర్ల అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. ఈ అద్భుతమైన పనితీరు బలమైన దేశీయ డిమాండ్,భారతీయ రైతులకు సామర్థ్యం, ఉత్పాదకత మరియు లాభదాయకతను పెంచే అనుకూలీకరించిన పరిష్కారాలను అందించడానికి సోనాలికా యొక్క బలమైన నిబద్ధత ద్వారా శక్తిని పొందింది. పండుగ సీజన్ పూర్తి స్వింగ్లో ఉండటంతో, సోనాలికా ఇప్పటికే ఆగస్టు 2025 నుండి తన అతిపెద్ద వార్షిక ఆఫర్ 'హెవీ డ్యూటీ ధమాకా'ను విస్తరించింది, రైతులు అత్యంత ప్రతిఫలదాయకమైన విలువతో ఉత్తమ సాంకేతికతను పొందగలరని నిర్ధారిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ట్రాక్టర్లపై 12% నుండి 5%కి జీఎస్టీ తగ్గింపును ప్రకటించినందున, రైతుల విశ్వాసం మరింత బలపడింది దేశవ్యాప్తంగా హెవీ-డ్యూటీ ట్రాక్టర్లు మరింత సరసమైనవి మరియు అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచంలోనే నంబర్ 1 ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ కర్మాగారం మద్దతుతో, సోనాలికా దేశవ్యాప్తంగా అత్యుత్తమ నాణ్యత గల ట్రాక్టర్లు, సకాలంలో డెలివరీకి హామీ ఇస్తూనే ఉంది. దాని చురుకైన మార్కెట్ విధానం, బలమైన సరఫరా గొలుసు,రైతులను శక్తివంతం చేయడంపై దృష్టి సారించడంతో, సోనాలికా భారత రంగాలలో వృద్ధి, శ్రేయస్సు మరియు పండుగ వేడుకలను కొత్త శిఖరాలకు తీసుకెళ్తోంది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ తన అభిప్రాయాలను పంచుకుంటూ, సెప్టెంబర్'25లో మేము మా అత్యధిక నెలవారీ అమ్మకాలు 20,786 ట్రాక్టర్లను గర్వంగా సాధించాము. ఉత్తమ వ్యవసాయ సాంకేతికతలతో వ్యవసాయ సమాజానికి సేవ చేయడానికి ఇది మా వృద్ధిలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ మైలురాయి భారతదేశ రైతుల స్ఫూర్తికి చెందినది,వారి కలలు మన ఆశయాలను విజయాలుగా మార్చడానికి మాకు స్ఫూర్తినిస్తాయి.




# అందెలను హౌస్ అరెస్ట్ చేసిన బాలాపూర్ పోలీసులు

**- ఒక వర్గం మెప్పుకోసం పనిచేస్తున్న అధికార యంత్రాంగం**

**- హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం అందెల శ్రీరాములు యాదవ్**





**మహేశ్వరం, అక్టోబర్ 05, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా పోరాటం చేస్తున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నిన్న సుల్తాన్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి బొడ్రాయిపై ఒక వర్గం వారు కారు ఎక్కించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈరోజు సుల్తాన్ పూర్ లో ధర్నా చేపట్టాలని పిలుపునివ్వడంతో ఉదయాన్నే బాలాపూర్ సిఐ సుధాకర్, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి శ్రీరాములు ని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మూడు నెలల క్రితం అక్రమంగా నిర్వహిస్తున్న మదర్స పై చర్యలు తీసుకోవాలని గ్రామంలో ధర్నా చేయడం జరిగిందన్నారు. అధికారులు, పోలీసు యంత్రాంగం ఒక వర్గం వారి మెప్పుకోసం పనిచేస్తున్నారని హిందువులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ శుక్రవారం వరకు సమస్యను పరిష్కరించకపోతే హిందూ సంఘాలతో కలిసి మదర్సాను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ' ప్రభుత్వంలో పేదలకూ 'ఇళ్లు'

## - పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18వ డివిజన్లో నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ ,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి ఆహ్వానాలు అందజేసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఈరోజు నియోజకవర్గం పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలు అందజేసి ముఖ్యతిథిగా హాజరువ్వాలని కోరడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వాళ్ళ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వీధి ద్విపాల ఏర్పాటుకు వినతి



**మేడ్చల్, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**వీధి దీపాలు లేక రోడ్డు వెంట నడిచి వెళ్లే ప్రజలు, మహిళలు ఇబ్బంది పడుతున్నారని గుండ్ల పోచంపల్లి బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం కండ్లకోయ లోని జాతీయ రహదారి నుంచి కండ్లకోయ గ్రామం వరకు వీరి ద్వీపాలను ఏర్పాటు చేయాలని గుండ్ల పోచంపల్లి పురపాలిక కమిషనర్ వెంకట గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు కమిషనర్కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కృష్ణ గౌడ్, దొడ్ల మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.

## చిన్నారి ప్రాజెక్టుకు మేడ్చల్ ఏసిపి ప్రశంసలు




**మేడ్చల్, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**అంతర్జాతీయ స్థాయి సామాజిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంపొందించడంలో భాగంగా పాఠశాలలో ఇచ్చిన దేశంతో పొరుగు దేశాల సంబంధాలపై అంశంపై చిన్నారి తయారు చేసిన ప్రాజెక్టుకు పోలీసు అసిస్టెంట్ కమిషన్ ప్రశంసలు లభించాయి. శ్రీ చైతన్య కొంపల్లి 1 బ్రాంచ్, ( సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ) ఎస్ బ్యాచ్ పాఠశాలలో ఆరోవ తరగతి చదివే మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోకి అత్వెల్లికి చెందిన జాకట మాణిక్ దేశానికి పొరుగున ఉన్న పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, శ్రీలంక, చైనా, నేపాల్, భూటాన్, మయన్మార్ తదితర దేశాలతో వ్యాపార, వాణిజ్యం, ఇతరత్రా విషయాలపై ఉన్న సంబంధాలపై కూలకశంగా ప్రాజెక్టు రూపొందించాడు..ఈ ప్రాజెక్టును సోమవారం మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డికి అందజేశాడు. ప్రాజెక్ట్ ను ఆసాంతం పరిశీలించిన ఏసీపీ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి స్థాయిలోనే అంతర్జాతీయ స్థాయి పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్ ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందని సూచించారు.

## సుల్తాన్పూర్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 05,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ సుల్తాన్పూర్ గ్రామాన్ని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా బొడ్రాయి దేవతకు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజ్ అవుట్‌లెట్ మరియు గ్రామ రహదారి పనులు ఆలస్యమవుతున్న విషయంపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సుల్తాన్పూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తాము. మరికొన్ని రోజులలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి," అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి,కైసర్ శ్రీనివాస్ యాదవ్,అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మహమ్మద్ అఖిల్, బొర్రా మాధవరెడ్డి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## మైనారిటీ అధ్యక్షులు సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ మేరకు బోరబండ డివిజన్లోని ఎస్. ఆర్. టి నగర్ లో గల బిఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు, దివంగత నేత సర్దార్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , బిఆర్ఎస్ ఎల్పీ విప్, బోరబండ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ %డ% ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పరామర్శించి ఇంటి నిర్మాణంలో భాగంగా మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బోరబండ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడిన సర్దార్ గారు ఇంటి నిర్మాణం చేపడుతుంటే కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కక్షపూరితంగా వ్యవహరించి ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయించడంతో తీవ్ర మనోవేదనకు గురైన సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డారని, సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బి. టి రోడ్డు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్. జి విస్టాస్ లో బి. టి రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా బి. టి రోడ్డు నిర్మాణానికి కొరకు రూ. 40,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , ఎక్స్ వార్డు మెంబెర్ కావాలి గోపాల్ ముదిరాజ్, ఎక్స్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, జైబెరి గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు భాగ్యరెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది మురుము చేతులమీదుగా పురస్కారం అందుకున్న మని సాయి

**మేడ్చల్, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్)ద్వారా అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా మేడ్చల్ ప్రాంతానికి చెందిన సీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థి మని సాయి వర్మ రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు. సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు గ్రహీతలకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ అవార్డు ఎంతో స్ఫూర్తి నిపిందని, ప్రజలకు ఎన్ఎస్ఎస్ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని, దేశంలో 40 లక్షల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉంటే అవార్డు అందుకున్న 10 మందిలో తాను ఉండడం ఆనందాన్ని ఇచ్చిందని మని సాయి వర్మ చెప్పారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడనికి కృషి చేసిన తల్లిదండ్రులకు, జేఎన్టీయూ హైదరాబాద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణికి, సీఎంఆర్ఐటీ కళాశాల యాజమాన్యానికి, డైరెక్టర్ డాక్టర్ జంగారెడ్డి కి, ప్రిన్సిపాల్ మధుసూదన రావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కి ధన్యవాదాలు జెలియజేసారు.



# తెలంగాణకు చెందిన రాకేష్ ఆర్నె మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ గా గెలవడం రాష్ట్రానికి గర్వకారణం

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మిస్టర్ ఇండియా 2025 టైటిల్ విన్నర్‌గా తెలంగాణ యువకుడు రాకేష్ ఆర్నె

### రాకేష్ ఆర్నెను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** తెలంగాణకు చెందిన రాకేష్ ఆర్నె మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ గా గెలవడం రాష్ట్రానికి గర్వకారణం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఇండియా 2025 టైటిల్ విన్నర్ గా తెలంగాణ యువకుడు రాకేష్ ఆర్నెగా విజయం సాధించడంతో సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఎమ్మెల్యేను కలిశారు. దీంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మిస్టర్ ఇండియా విన్నర్ని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ నేపథ్యం నుంచి జాతీయ స్థాయికి, ఇప్పుడు ప్రేరణాత్మక ప్రయాణం,తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువకుడు రాకేష్ ఆర్నె, మిస్టర్ ఇండియా 2025 టైటిల్‌ను గెలుచుకొని రాష్ట్రానికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్ ఫినాలే గోవాలోని గోల్డెన్ క్రౌన్ రిసార్ట్స్‌లో ఇటీవల ఘనంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా ఉన్న పోటీదారుల మధ్య రాకేష్ అద్భుత ప్రతిభతో రాణించి విజేతగా నిలిచారు. మైలార్దేవుపల్లి డివిజన్‌లోని బాబుల్ రెడ్డి నగర్ లో నివసిస్తున్న రాకేష్ మహబూబ్‌నగర్ జిల్లా నవపేట మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబ యువకుడు. తన కఠోర శ్రమ, ఫిట్‌నెస్ సాధన, మరియు సామాజిక సేవ పట్ల ఉన్న కట్టుబాటుతో ఈ విజయాన్ని సాధించాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనజయ్, సోమ శ్రీనివాస్,ప్రేమగౌడ్, కిషోర్,కెఎస్ రెడ్డి, లక్మారెడ్డి,నాని, దుర్గాప్రసాద్, దినేష్, శేఖర్, గట్టయ్య, మల్లేష్, జగన్, నాగరాజ్, నవీన్,యాదగిరి, రాయుడు, శ్రీను, సాగర్ తదితరులు పాల్గన్నారు.

## గార్వి సెలబ్రేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న వీరి రామచందర్ యాదవ్ అందెల సత్యనారాయణ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** బాపునగర్ టిప్పు సుల్తాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గార్వి సెలబ్రేషన్స్ లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్. శేరిలింగంపల్లి బాపునగర్ ఈద్గా రోడ్ దగ్గర బాపునగర్ టిప్పు సుల్తాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గార్వి సెలబ్రేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. అక్టోబర్ 5వ తేదీ ఆదివారం నాడు విందు కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. గార్వి షరీఫ్ హజరత్ సైడ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానిబ్ పిరానా– ఈ– పీర్ గౌస్– ఈ– అజాం దస్తగిర్ సందర్భంగా నిర్వహించిన ఈ గ్యార్వి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇన్షా అల్లా అందరిని చల్లగా చూడాలని అందరూ బాగుండాలని అన్నారు. మతాల కతీతంగా ఈ గార్వి పండుగను చేసుకుంటారని అన్నారు. టిప్పు సుల్తాన్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో అందెల సత్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గఫూర్, ఫయాజ్,షేక్, ఆసిఫ్,సయ్యద్ ఖదీర్,మొహమ్మద్ ముక్రం,మొహమ్మద్ ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లిలో హుక్కా సెంటర్ పై ఎస్ఓటీ పోలీసుల దాడులు

### యజమానితో సహా 9 మంది యువకులు అరెస్టు

### వారి వద్ద నుండి హుక్కా సామాగ్రి, 6 వేల నగదు, 13 సెల్ ఫోన్లు స్వాధీనం







**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా హుక్కా సెంటర్ నిర్వహిస్తున్నరన్న పక్క సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి,హుక్కా సెంటర్ యజమాని మహ్మద్ షంషేర్ తోపాటు 9 మంది యువకులను అరెస్టు చేసిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రి పూరంలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రిపురం కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా హుక్కా సెంటర్ నిర్వహిస్తున్నారన్న పక్క సమాచారం రావడంతో ఆదివారం రాత్రి రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు ఒక్కసారిగా దాడులు నిర్వహించి అక్కడ హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న యజమాని శాస్త్రిపురం కాలనీకి చెందిన మహమ్మద్ షంషేర్ తోపాటు కుక్క సేవించడానికి వచ్చిన 9 మంది యువకులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 13 హుక్కా కుండలు, 13 సెల్ ఫోన్లు, 6,050 నగదు స్వాధీనం చేసుకొని మైలార్దేవుపల్లి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. మైలార్దేవుపల్లి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బండ్లగూడ బిఆర్ఎస్ నాయకులు





**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. రాజేందర్ నగర్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, కోశాధికారి శాంతి కుమార్, మహిళా అధ్యక్షురాలు శాంతి నాయక్, మాజీ ఉపసర్పంచ్ బండ్లగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ఉదయ్ గౌడ్, మహేష్, 18వ డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్, శ్యాముల్, పెంటయ్య, గోవర్ధన్ రెడ్డి,పాండు, రాజ్ కుమార్,నరసింహా, కీర్తి కాంత్, యుగంధర్, రాజు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక సత్కారం



**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** భారతదేశానికి చెందిన ప్రముఖ, సామాజిక రాజకీయ సిద్ధాంతకర్త, రచయిత మరియు దళిత హక్కుల ఉద్యమకారుడైన ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా, అలాగే మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని సామాజిక విసర్జన, సమన్వయ విధానాల అధ్యయన కేంద్రం (సామాజిక మినహాయింపు మరియు సమ్మిళిత విధానం అధ్యయన కేంద్రం) డైరెక్టర్‌గా సేవలందించారు. ఏఐసీసీ (ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ)అపాయింట్మెంట్ ఒబిసి సలహా కమిటీ నెంబర్ గాను ఎన్నో సేవలు అందిస్తున్నారు. కంచ ఐలయ్య షెపర్డ్‌జన్మదిన పురస్కరించుకొని సందర్భంగా, ప్రొఫెసర్ రాంసింగ్ స్వయంగా చేతితో చిత్రించిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ చిత్రపటంను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ దేవరకొండ , ప్రొఫెసర్ సునీల్ ఆనంద పాల్గొన్నారు. కంచ ఐలయ్య షెపర్డ్ రచించిన పుస్తకాల ప్రాముఖ్యతను, ఆయన సామాజిక ఆలోచనలను స్మరించుకున్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన సేవలను అందరూ అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగాల పంట పండిస్తున్న భీమిడి సదాశివారెడ్డి

### - అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించిన ఈదమ్మల బలరాం



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** పట్టుదలతో చేస్తే సమరం తప్పకుండా రాదా విజయం అన్నాడు ఒక కవి. దానిని అక్షరాల నిరూపిస్తున్నాడు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామానికి చెందిన భీమిడి సదాశివారెడ్డి అనే వ్యక్తి, నేటి రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం చాలా కష్టంతో కూడుకున్న పని. అందుకు కృషి పట్టుదల తో పాటుగా అదృష్టం కూడా కలసి రావాలి. ఆ కోవాకు చెందినవాడే భీమిడి సదాశివారెడ్డి. ముందుగా ఫారెస్ట్ డిపార్ట్ మెంట్, సెక్రటరీగా,పోలీస్ డిపార్ట్మెంట్లో, అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేశాడు. ప్రస్తుతం గ్రూప్ టు లో జీఎస్టీ అసిస్టెంట్ కమర్షియల్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. ఇలా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ తన లక్ష్యం వైపు ముందుకు సాగుతున్నాడు. ఇలా వరుసగా ప్రభుత్వ ఉద్యోగాల పంట పండిస్తూ తనదైన శైలిలో ముందుకు వెళుతున్న భీమిడి సదాశివరెడ్డిని ఆయన నివాసంలో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఈదమ్మల బలరాం, సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోర్కా రాము ముదిరాజ్ తో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# కంటైనర్ లారీ ఢీ మహిళ మృతి



**మేడ్చల్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** ఫోను పోయిందని మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న దంపతులను వెనక నుండి ఓ కంటైనర్ లారీ ఢీ కొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు.. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐటిఐ కళాశాల ముందు జాతీయ రహదారిపై సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన అంబటి కళావతి(35) ఆమె భర్త మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లిలో నివాసం ఉంటున్నారు. కళావతి ఫోను పోయిందని మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి తిరిగి ఇంటికి చక్ర వాహనంపై వెళుతుండగా కంటైనర్ లారీ ఢీ కొట్టి కళావతి తలపై నుండి దూసుకెళ్తూ మరో వాహనాన్ని ఢీకొట్టింది. కళావతి అక్కడికక్కడే మృతిచెందగా మరో దీక్షక్ర వాహనంపై వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు క్షతగాత్రుడిని అంబులెన్స్ సహాయంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఈనెల 9,10,11లో శంషాబాద్ మండల స్థాయి క్రీడా పోటీలు

**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్లో క్రీడా పోటీల నిర్వహణ**

**క్రీడలలో పాల్గొనే విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి**

**-శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లోని క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడానికి మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఈనెల 9, 10,11 తేదీల్లో శంషాబాద్ మండలంలోని ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడతాయి. అండర్-14, అండర్-17 వంటి వయసుల వారీగా 9 వ తేదీన ఖో ఖో, వాలీబాల్, 10 ,11వ తేదీన కబడ్డీ, క్రీడలలో పోటీలు జరుగుతాయి అని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులు తదుపరి స్థాయి అయిన డివిజన్ స్థాయి లేదా జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. తర్వాత రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయి. ఆసక్తి గల విద్యార్థులు 7702227888 ఫోన్ నెంబర్ పైన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ పోటీల నిర్వహణ మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సభ్యులు సుధాకర్ రెడ్డి,రామ కృష్ణ, పుష్పలత,శంకర్,తిరుపతయ్య, నిర్మల,రవి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు శంషాబాద్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో క్రీడలు నిర్వహించబడతాయని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

# పిజెటిఎయులో పీజీ, పీ హెచ్ డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు దాఖలు చేసే గడువు పొడిగింపు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న పీజీ (రెగ్యులర్ మరియు ప్రత్యేక కోటా), పీ హెచ్ డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువుని పొడిగించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ప్రకటించారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ దరఖాస్తులని ఆన్ లైన్ లో ఈ నెల 12 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దాఖలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 11 వ తేదీ వరకూ దరఖాస్తు రుసుము చెల్లించవచ్చని వివరించారు. అభ్యర్థుల వినతి మేరకు ఈ నెల 6 వ తేదీ వరకూ ఉన్న దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువుని ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు రిజిస్ట్రార్ వివరించారు. కోర్సు లకు సంబందించిన పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in లో అందుబాటులో ఉన్నాయని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ పేర్కొన్నారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లక్ష్యాలను కార్యరూపంలోకి తీసుకురావడంలో ఫీల్డ్ అధికారుల పాత్ర కీలకం

**-ఎన్ఐఆర్డీ పిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి నరేంద్ర కుమార్**

**- దేశవ్యాప్తంగా బ్లాక్ స్థాయి అధికారుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలను నీతి ఆయోగ్ సహకారంతో ప్రారంభించిన ఎన్ఐఆర్డీ పిఆర్**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లక్ష్యాలను కార్యరూపంలోకి తీసుకురావడంలో ఫీల్డ్ అధికారుల పాత్ర కీలకంఅని ఎన్ఐఆర్డీ పిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ జాతీయ సంస్థ, నీతి ఆయోగ్ సహకారంతో, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లో భాగంగా రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లను సోమవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని ఎన్ఐఆర్డి పిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్ ప్రారంభించారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ ఆనంద్ శేఖర్ కార్యక్రమ లక్ష్యాలు, దిశా నిర్దేశం వివరించారు. సోమవారం నుండి ఎన్ఐఆర్డీ. పిఆర్ దేశవ్యాప్తంగా ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, సామాజిక అభివృద్ధి మరియు ఆర్థిక చేర్పు అనే ఐదు ప్రధాన రంగాలపై ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ శిక్షణలు దేశవ్యాప్తంగా 9 కేంద్రాల్లో అక్టోబర్ 6 నుండి నవంబర్ 20, 2025 వరకు జరుగుతాయి. మొత్తం 126 శిక్షణా బ్యాచ్లలో సుమారు 5,000 మంది బ్లాక్ స్థాయి అధికారులు, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలోస్, బ్లాక్ ప్రముఖులు పాల్గొంటారు. ఎన్ఐఆర్డి. పిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లక్ష్యాలను స్థాయిమట్టంలో కార్యరూపంలోకి తీసుకురావడంలో ఫీల్డ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. కన్వర్జెన్స్, ఇన్నోవేషన్ మరియు సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా సమగ్ర గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రియల్టైమ్ మానిటరింగ్, ఉత్తమ ఆచరణలను పునరావృతం చేయడం, స్థానిక పాలన బలపరచడం ద్వారా 'వికసిత్ భారత్ ఏ2047' దిశగా ముందుకు సాగాలి అని ఆయన అన్నారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ ఆనంద్ శేఖర్ మాట్లాడుతూ, పాల్గొన్న అధికారుల గత విజయాలను ప్రశంసించారు. ఎన్. ఐ. ఆర్. డీ. పి. ఆర్ రూపొందించిన ఈ విస్తృత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రశంసిస్తూ, సాచురేషన్ లక్ష్యాల సాధనకు లక్ష్యబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ అడిషనల్ మిషన్ డైరెక్టర్ ఆనంద్ శేఖర్యోగ్, డాక్టర్. అరుణ జయమణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్లను ఆమోదించిందన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్

SAMPRE
Sampre Nutrition Limited

**హైదరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు ఈనెల 3న యూఎస్ డాలర్లు రూ. 4 కోట్ల విలువైన విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్ల(ఎఫ్సీసీబీఎస్) జారీని పరిశీలించి ఆమోదించిందని ప్రమోటర్ గ్రూప్ సభ్యుడు బ్రహ్మ గుర్బానీకి, విశాల్ రతన్ గుర్బానీకి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది రూ. 355 కోట్ల భారత కరెన్సికి సమానం అన్నారు. వారు మాట్లాడుతూ ఈ ఇష్యూను లిస్టింగ్, అండర్ రైటింగ్ చేయడానికి పెట్టుబడి నిర్వహణ సంస్థ అయిన లీడ్ అరేంజర్-అరిస్ కాపిటల్ లిమిటెడ్ తో కంపెనీ ఒప్పందం కుదుర్చుకుందని పేర్కొన్నారు. ఈ ఇష్యూ కంపెనీల చట్టం-2013 సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(ఇష్యూ ఆఫ్ క్యాపిటల్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు-2018 ప్రకారం ఉందన్నారు. ఎఫ్. సీ. సీ. బిలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్రినెక్స్ ఎక్స్ఛేంజి మా ఊరిటిస్ లో అక్టోబర్ 10 నుండి 15 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. సెప్టెంబర్ 19న జరిగిన బోర్డు సమావేశంలో బోనస్ ఇష్యూ, స్టాక్ విభజనకు ఆమోదం లభించిందన్నారు. బోనస్ ఇష్యూ కోసం కంపెనీకి రూ. 21. 55 కోట్ల బ్యాలెన్స్ అవసరం అన్నారు. ఈ మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల ప్రకారం సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా నుండి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేయబడతాయని అన్నారు.

# ఖబడ్దార్ బిసి వ్యతిరేకుల్లారా: డాక్టర్ శేఖర్ సగర



**శేరిలింగంపల్లి,అక్టోబర్06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్ల అమలు కాకుండా అడ్డుతగులుతున్న బిసి వ్యతిరేకులకు తగిన స్థాయిలో బిసి సమాజం బుద్ధి చెబుతుందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర అన్నారు. బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన అత్యవసర సమావేశంలో హాజరై మాట్లాడారు. రాజకీయంగా కనీసం గ్రామ సర్పంచులు కూడా కాకుండా అడ్డుకోవడం ఎక్కడి ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకత్వాలు బిసి లకు అన్యాయమే చేస్తున్నాయని ఆరోపించారు. బిసి ల రిజర్వేషన్ లను అడ్డుకునే వారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. తెలంగాణ బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేశాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణిమంజరి సగర,తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర తదితరులు పాల్గొన్నారు.

# గోవా గార్డియన్స్‌పై కొచ్చి బ్లూ స్పైకర్స్ విజయం

## -ఉత్కంఠ భరితంగా ప్రైమ్ వాలీబాల్ లీగ్ నాలుగో సీజన్



**హైదరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** : ఆర్ఆర్ కేబుల్స్ ప్రైమ్ వాలీబాల్ లీగ్(పీవీఎల్) నాలుగో సీజన్‌లో కొచ్చి బ్లూ స్పైకర్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన ఐదు సెట్ల పాటు నువ్వానేనా అన్నట్లు సాగిన థ్రిల్లర్‌లో కొచ్చి జట్టు 3%-%2(11-15, 17-15, 15-13, 10-15, 15-10)తేడాతో గోవా గార్డియన్స్‌పై గెలుపొందింది. కొచ్చి ఆటగాడు హేమంత్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. మ్యాచ్ ఆరంభంలోనే గోవా కెప్టెన్ చిరాగ్ యాదవ్ సూపర్ సర్వ్‌తో తన జట్టుకు శుభారంభం అందించాడు. అయితే కొచ్చి కెప్టెన్ ఎరిన్ తన అద్భుతమైన ఎటాకింగ్‌తో దీటుగా బదులిచ్చాడు. గోవా తీసుకున్న సూపర్ పాయింట్ ఎరిన్ సర్వీస్ తప్పిదంతో వారికి ఫలించింది. ఆ తర్వాత కొచ్చి ఆటగాళ్లు అమరీందర్ పాల్ సింగ్, హేమంత్ తమ పవర్‌ఫుల్ సర్వ్‌లు, ఎటాకింగ్‌తో జట్టును పోటీలోకి తెచ్చారు. ముఖ్యంగా చిరాగ్ స్పైక్స్‌ను అడ్డుకోవడానికి కొచ్చి కెప్టెన్ బైరన్ కెటురాకిస్ చేపట్టిన 'టూ-మ్యాన్ బ్లాక్' వ్యూహం అద్భుతంగా పనిచేసింది. ఈ క్రమంలో ఊపందుకున్న కొచ్చి, గోవా ప్లేయర్ల ప్రిన్స్ సర్వీస్‌లో చేసిన పొరపాటుతో లభించిన సూపర్ పాయింట్‌ను సద్వినియోగం చేసుకొని ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్‌లో 1%-%2తో గోవా గార్డియన్స్ ఏమాత్రం పట్టు వదల్లేదు, రోహిత్ తన సర్వీసులతో ప్రత్యర్థిని పరీక్షించగా సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన విక్రమ్ ఎటాకింగ్, డిఫెన్స్‌లో రాణించి జట్టుకు అండగా నిలిచాడు. దీంతో గోవా నాలుగో సెట్‌ను గెలుచుకుని మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లింది. ఆఖరి సెట్‌లో ఇరు జట్లు పాయింట్ల కోసం తీవ్రంగా పోరాడాయి. ఈ దశలో కొచ్చి లిబరో అలాన్ ఆషిక్ అద్భుతమైన సేవులు చేసి కీలక పాయింట్లను అందించాడు. ఫ్రంట్ కోర్ట్‌లో హేమంత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. చివరగా ఎరిన్ కోసం కొచ్చి తీసుకున్న ఒక స్మార్ట్ రివ్యూ ఫలించి కీలకమైన సూపర్ పాయింట్ లభించడంతో కొచ్చి బ్లూ స్పైకర్స్ 3-2 తేడాతో విజయాన్ని అందుకుంది.

# ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు-2025




**హైదరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** : విద్యార్థులను జ్ఞానవంతులుగా మార్చడంలో ఉపాధ్యాయుడి సహకారం అమూల్యమైనదని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ అన్నారు. సోమవారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) స్టేట్ చాప్టర్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ ఒక సందేశంలో ఉపాధ్యాయులను గౌరవించడానికి, సమాజానికి వారి గణనీయమైన సహకారాన్ని గుర్తించడానికి ఈరోజు ఒక ప్రత్యేక సందర్భం అని అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయ స్థాయి నుండి ఒకరు, ఉన్నత పాఠశాల స్థాయి నుండి ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2025 కు ఎంపికయ్యారు. అత్తాపూర్‌లోని ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపాల్ కె.శ్రావణి, సూపర్ గ్రామర్ హై స్కూల్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మహ్మద్ ముబాషీర్ మోయుద్దీన్, కులీ కుతుబ్షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ సీనియర్ లెక్చరర్ డా.కళ్యాణ్ చక్రవర్తి లను ముఖ్య అతిథి ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ శాలువా, జ్ఞాపిక, పూలమాల ప్రశంసా పత్రంతో సత్కరించారు. కౌన్సిల్ కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచుకారి సూర్య, జైనాబ్ ఫాతిమా, కరీమా ఖాతున్, ఖుషి కుమారి, రబియా అంజుమ్, ఉపాధ్యాయులు, లెక్చరర్లు అవార్డు గ్రహీతలను సత్కరించి అభినందించారు.

# అమ్మవారి అనుగ్రహం.. కొలువు సాధించిన తేజస్వి

## ఆలయ అభివృద్ధికి మొదటి నెల వేతనం అందజేత
## సాఫ్ట్వేర్ ఉద్యోగిగా కొలువు.. అమ్మవారికి మొక్కు



**యాచారం, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** చదువుల తల్లి అనుగ్రహం తోడవగా కొలువుల కల్పవల్లి కొలువును ప్రసాదించింది. ఆరుట్లకు చెందిన తాడూరి భార్గవి వెంకట్ రెడ్డి (గౌతమి విద్యాలయం, నందివనపర్తి) కుమార్తె తేజస్వి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించారు. ఉద్యోగం సాధించడంతో సోమవారం నందివనపర్తి జ్ఞాన సరస్వతి దేవాలయంలో తేజస్వి అమ్మవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకుంది. ఆలయ అభివృద్ధి కోసం కుటుంబ సభ్యులతో కలిసి తన మొదటి నెల వేతనాన్ని రూ. 1,01,116లు ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం తేజస్వి మాట్లాడారు. యూఎస్ఏలో ఎమ్మెస్ పూర్తయ్యాక తనకు ఉద్యోగం రావాలని అమ్మవారిని కోరుకున్నానని కోరిక మేరకు కృషి, పట్టుదల, అమ్మవారి అనుగ్రహం తోడవడంతో ఉద్యోగం సిద్ధించిందని అన్నారు. తనకు ఉద్యోగం లభించడం ఆనందంగా ఉందని తల్లిదండ్రులతో కలిసి ఆలయ అభివృద్ధికి మనస్ఫూర్తిగా మొదటి నెల వేతనాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. చదువుల తల్లిగా విలసిల్లుతున్న అమ్మవారి అనుగ్రహం కొలువుల కల్పవల్లిగా ప్రతి ఒక్కరి పట్ల అమ్మవారి ఆశీర్వాదం ఇలానే ఉండాలని ఆకాంక్షించారు. తేజస్వి తన జీవితంలో మరిన్ని ఉన్నతమైన మైలురాళ్లను అధిగమించాలని ఆలయ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్, మూడెడ్ల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# పటేల్ జయమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన వివిద్ద పార్టీల నేతలు

## నివాళులు అర్పించిన నవీన్ రెడ్డి,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాబాద్ అక్టోబర్ 06(ప్రజా జ్యోతి)** కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాతృమూర్తి పటేల్ జయమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన వివిద్ద పార్టీల నేతలు బీఆర్ఎస్ యువ నేత రవీందర్ యాదవ్,వివిధ పార్టీల నాయకులు, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మామిడి శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర విశాల రెడ్డి, నాయకులు కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గారి మాతృమూర్తి పటేల్ జయమ్మ లింగైక్య సమారాధన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ , ఉమ్మడి పాలమూరు %మీాజ% నవీన్ రెడ్డి గారు,యువ నేత రవీందర్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులు... వివిధ పార్టీల నాయకులు అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, తాండ్ర విశాల రెడ్డి, మరియు ఉమ్మడి మండల నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు, పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా దోసకాయల వెంకటేశం



**శామీర్ పేట్, అక్టోబర్ 06,(ప్రజాజ్యోతి)**మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉద్దెమర్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేశం ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా దోస కాయల వెంకటేశం మాట్లాడుతూ....నాపై నమ్మకంతో మున్సిపాలిటీ అధ్యక్ష పదవి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర టిపిసిసి అధ్యక్షు లు మహేష్ కుమార్ గౌడ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉద్దెమర్రి నర్సింహా రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అందరితో సమన్వయము చేసుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని దోసకాయల వెంకటేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఆర్టీఏ మెంబెర్ భీమిడి జైపాల్ రెడ్డి, నేమూరి విష్ణు గౌడ్ , నారాయణపురం బసవ రెడ్డి, దామోదర్ రెడ్డి , వేణుగోపాల్ , గోవర్ధన్ రెడ్డి, రాంపల్లి హరిబాబు, నారాయణపూర్ మహేష్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ ఉద్దె మర్రి అధ్యక్షులు తునికి వెంకటేష్, ఆకుల నాగేష్, దుర్గం ప్రవీణ్ యాదవ్, మరియు అలాగే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి
## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీల పేరుతో బాకీ పడ్డ మొత్తాన్ని తక్షణం చెల్లించాలని అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా లోని ప్రజా పర్ధినిధులతో పాటు పార్టీ అధ్యక్షుడు, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డ్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వివిధ హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను నెరవేర్చకుండా ప్రజలకు లక్షలాది రూపాయలను బాకీపడ్డారని అవన్నీ చెల్లించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతు బంధు మొదలుకొని మహిళలకు, యువతులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తానని ప్రశ్నించారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం

## - ముఖ్యఅతిథిగా ఎం. శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి లోని ప్రశాంత్ నగర్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎం. శ్రీధర్ రెడ్డి అందరికి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తగా నన్నపనేని రాజేశేఖర్ హాజరై %జూ% విజయదశమి పండుగ అధర్మంపై ధర్మం విజయం సంపాదించిన రోజు అని తెలిపారు. ఈ మేరకు 1925 లో ప్రారంభమైన ఆర్.ఎస్.ఎస్ అనేక అవరోధాలు ఎదుర్కొని ఎన్నో విజయాలను సాధించి 2025 లో శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటుంది. వ్యక్తి నిర్మాణమే సమాజ శ్రేయస్సుకి కారణమవుతుందని వారు తెలియజేశారు. ఆర్.ఎస్.ఎస్ ని స్థాపించిన డాక్టర్ జి హిందూ ఐక్యత వలన మాత్రమే మన భారతదేశం విశ్వ గురువుగా నిలబడుతుందని వారు తెలిపారు. శతజయంతి సందర్భంగా పంచ పరివర్తన పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రభోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ స్వలంభణ, అనే అంశాలను పాటించాలని తద్వారా సమాజంలో మార్పు జరుగుతుందని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది స్వయం సేవకులు గణవేష్ తో ప్రశాంత్ నగర్ పురవీధుల్లో పద సంచలనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మననియా చింతపట్ల కొండలరావు, ఇతర స్వయంసేవక బంధువులు పాల్గొన్నారు.

# మూసాపేట్ పటేల్ నగర్ లో యువకుడి ఆత్మహత్య



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :** ఓ యువకుడు ఫ్యాన్ రాడ్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమలేష్ (28) మహారాష్ట్ర గోంగులవాడి గ్రామం నుంచి బ్రతుకుతెరువు కోసం గత మూడు నెలల క్రితం కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట పటేల్ నగర్ లో నివాసము ఉంటూ సెంట్రింగ్ పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. కాగా తన గదిలో సీలింగ్ రాడ్ కు తన రెండు ప్యాంట్ లతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సెంట్రింగ్ మేస్త్రి కమలిష్ తండ్రికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో తన సొంతూరు నుంచి మూసాపేటకు వచ్చి చూడగా తన కొడుకు చనిపోయి ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కూకట్ పల్లి పోలీస్ లు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫ్రాన్స్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ, దసరా ఉత్సవాలు

## తెలుగు పండుగలను విదేశాల్లో నిర్వహించడం హర్షణీయం

## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి





**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :** తెలుగు పండుగలను విదేశాల్లో నిర్వహించడం అభినందనీయమని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. ఫ్రాన్స్ దేశంలో లియోనా నగరంలో తెలుగు సంఘం కమిటీ యువకులు, మధుసూదన్ రావు మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా, బతకమ్మ కార్యక్రమానికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ విదేశాలలోను ఎంతో అంగరంగ వైభవంగా మన తెలుగు పండుగలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మధుసూదన్ రావు మిత్రబృందం బతుకమ్మ పాటలు, ఆటలు, డాన్సులు సూపర్ లను ఆకట్టుకున్నాయని అన్నారు అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సోదరిమణులకు, కమిటీ సభ్యులకు, భక్తులకు పేరు పేరునా అధ్యక్షులు పురేందర్ రెడ్డి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విదేశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన దేశం పేరు ప్రఖ్యాంతులు రావాలని ఆశిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**పార్టీలో ఎవరికైనా పదవులు అలంకారం కాదని పార్టీ పటిష్టతకు శక్తిమేర కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఓట్ చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి ఇంటి నుంచి దీనిపై సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం రమేష్ బ్లాక్, డివిజన్ అధ్యక్షులతో పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సమావేశం అ-య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సహించేపట్టిన ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్త పైన ఉందన్నారు. వీటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఓట్ చోర్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని అదేవిధంగా ప్రతి ఇంటి నుంచి సంతకం సేకరణ జరగాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని సీట్ ఎవరికి వచ్చిన అభ్యర్థి విజయానికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, మేకల రమేష్, సతీష్ గౌడ్, మొయిజుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

# బస్తీ సమస్యలు పరిష్కరించండి



**సికింద్రాబాద్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డు ఇద్గా అంబేద్కర్ నగర్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో బస్తివాసులు బోర్డు కార్యాలయంలో సీఈఓ మధుకర్ నాయక్ ను కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. బస్తికి చెందిన ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు ఎమ్మెల్యే శ్రీగణేష్ 25లక్షల రూపాయలు కేటాయించారాని ఆ స్థలములో శిదిలావస్థలో ఉన్న సామూహిక మరుగుదొడ్ల తొలగించాలని సిఈఓ ను కోరారు. బస్తివాసుల వినతి మేరకు సానుకూలంగా స్పందించిన సిఈఓ త్వరలో పనులు పూర్తిచేస్తామని బస్తిలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ తో బాటు 2టాయిలెట్ లు కూడా నిర్మించాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సిఈఓ ను కోరారు. ఈ సందర్భంగా సీఈఓ కు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ ఆశీక్ హుస్సేన్,బస్తివాసులు దాల్ రాజు,ఇటుక గోపి,గిరి,అస్టర్,సాబేర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు మండల వ్యాప్తంగా ఓటు చోరీ కార్యక్రమం

## - కందుకూరు మండలం మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి,

## - మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణా నాయక్





**మహేశ్వరం, అక్టోబర్ 05, (ప్రజా జ్యోతి)** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు మండలం వ్యాప్తంగా ఓటు చోరీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న సామాన్య ప్రజల ఓటు తొలగించి వారి స్థానంలో దొంగ ఓట్లను సృష్టించి తప్పుడు దారిలో అధికారంలోకి వచ్చి ఈరోజు దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలలో ఓటు చోరికి పాల్పడి అధికారాన్ని చెలాయిస్తుంది ఈ పద్ధతి సరికాదని ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ మీడియా సమక్షంలో చోరీ జరిగిందని నిజనిర్ధారణ చేసినా కూడా ఎలక్షన్ కమిషన్ ఎటువంటి స్పందన లేకుండా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుంది. దీనికి నిరసనగా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మండలం మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణా నాయక్ మరియు కందుకూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఓటు చోరీ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి ఇకపై ఓటు చోరీ జరగకుండా సంతకాలు సేకరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో, సరికొండ మల్లేష్ రాణా ప్రతాపరెడ్డి, సయ్యద్ అజీజ్ , సరికొండ జగన్ , చిర్ర సాయిలు , ఎగిడి జగదీష్ , వినోద్ చారి , బుక్క పాండురంగారెడ్డి,కందుకూరు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహేశ్వర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను వెంటనే రద్దు చేయాలి

### పార్కును కబ్జా చేసేందుకు చూసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### జిహెచ్ఎంసి బి.ఎన్.రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లోని శ్రీపురం కాలనీలో వినియోగంలో ఉన్న చత్రపతి శివాజీ పార్కును అక్రమంగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం శ్రీపురం కాలనీసార్ సంక్షేమ సంగం నాయకులు ఫేస్ -1 ప్రెసిడెంట్ ముత్యం రావు, జనరల్ సెక్రెటరీ నారాయణరెడ్డి, ఫేస్ -2 ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ విట్టల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సికిందర్ రెడ్డి, మరియు కాలనీ ప్రజలతో కలిసి వనస్థలిపురం సబ్ రిజిస్టర్ మరియు జిహెచ్ఎంసి అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కును ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమ దారిలో కోర్టులను కూడా తప్పుదోవ పట్టించి ఈ తంతును జరిపారని విమర్శించారు. 50 కోట్ల రూపాయల విలువైన భూమికి ప్లాన్ వేశారని తాము ఉండగా అది జరగనివ్వమని హెచ్చరించారు. శ్రీపురం కాలనీ లో సుమారు 20 వరకు అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై పూర్తి విచారణ జరిగేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని చెప్పారు. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల తంతుపై సమగ్ర నివేదిక తయారుచేసి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు అందివ్వాలని కోరారు. ఆ డాక్యుమెంట్లు రద్దు చేసే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా అన్నారు

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

### మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

### మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

### ఎంపీటీసీ అభ్యర్థుల పేర్ల స్వీకరణ, అభిప్రాయ సేకరణ

### అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలి



**యాచారం, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండంగా ఆదరించి స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం కట్టబెట్టనున్నారని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నరసింహ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీల అభ్యర్థుల పేర్లను స్వీకరించి ముఖ్య నాయకుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాచర్ల వెంకటేశ్వర్లు ఇతర నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనుగుణంగా అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని సంక్షేమ పథకాలను ప్రజలందరూ ఆదరిస్తున్నారని లబ్ధి పొందుతున్న సంక్షేమ పథకాల ద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ క్రమంగా పెరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే అభ్యర్థుల్ని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ సూచనల మేరకు అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల బరిలో నిలబడిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని తద్వారా గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పిఏసిఎస్ మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి, మహిళా నాయకురాలు అమృత సాగర్, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ, మాజీ జెడ్పీటీసి మోతిరాం, , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గులాం అక్బర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లిక్కి పాండురంగ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం జయప్రకాష్, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బ్లాక్ స్థాయి అధికారుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలు

### - నీతి ఆయోగ్ సహకారంతో ప్రారంభించిన ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోనీ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ జాతీయ సంస్థ (ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్), నీతి ఆయోగ్ సహకారంతో, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లో భాగంగా రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లను సోమవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని డా. జి.నరేంద్ర కుమార్, ఐ.ఏ.ఎస్, డైరెక్టర్ జనరల్, ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ ప్రారంభించారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ ఆనంద్ శేఖర్ కార్యక్రమ లక్ష్యాలు, దిశా నిర్దేశం వివరించారు. 2023లో నీతియాయోగ్ ప్రారంభించిన ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన 500 బ్లాకులను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం కన్వర్జెన్స్, డేటా ఆధారిత ప్రణాళిక మరియు 40 సూచికల సంతృప్తి (సాచురేషన్) విధానం ద్వారా రూపుదిద్దుకుంది. ప్రస్తుతం ప్రారంభమైన ఈ రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలు బ్లాక్ స్థాయి అధికారుల సామర్థ్యాలను పెంచి, కీలక పనితీరు సూచికలు సాధించడాన్ని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఉన్నాయి. నేటి (అక్టోబర్ 6) నుండి ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ దేశవ్యాప్తంగా ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, సామాజిక అభివృద్ధి,ఆర్థిక చేర్పు అనే ఐదు ప్రధాన రంగాలపై ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ శిక్షణలు దేశవ్యాప్తంగా 9 కేంద్రాల్లో అక్టోబర్ 6 నుండి నవంబర్ 20, 2025 వరకు జరుగుతాయి. మొత్తం 126 శిక్షణా బ్యాచ్లలో సుమారు 5,000 మంది బ్లాక్ స్థాయి అధికారులు,ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలోస్, బ్లాక్ ప్రముఖులు పాల్గొంటారు. ప్రారంభ సభలో డైరెక్టర్ జనరల్ డా. జి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లక్ష్యాలను స్థాయిమట్టంలో కార్యరూపంలోకి తీసుకురావడంలో ఫీల్డ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. కన్వర్జెన్స్, ఇన్నోవేషన్ సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా సమగ్ర గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. “రియల్టైమ్ మానిటరింగ్, ఉత్తమ ఆచరణలను పునరావృతం చేయడం, స్థానిక పాలన బలపరచడం ద్వారా ‘వికసిత్ భారత్ ఏ2047’ దిశగా ముందుకు సాగాలి” అని ఆయన అన్నారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ ఆనంద్ శేఖర్ మాట్లాడుతూ, పాల్గొన్న అధికారుల గత విజయాలను ప్రశంసించారు. ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ రూపొందించిన ఈ విస్తృత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రశంసిస్తూ, సాచురేషన్ లక్ష్యాల సాధనకు లక్ష్యబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ శిక్షణా మాడ్యూల్స్ ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ అధ్యాపకులు రూపొందించగా, నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ ఆనంద్ శేఖర్యోగ్ సహకారంతో తుది రూపం పొందాయి. ఈ కార్యక్రమాన్ని డా. ఆర్.అరుణ జయమణి, అసిస్టెంట్ ప్రొఫెసర్,డా. పి.కేశవరావు, హెడ్, సిఆర్ టిసిఎన్, ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ సమన్వయం చేస్తున్నారు. గ్రామీణాభివృద్ధి రంగంలో సామర్థ్యవృద్ధి ద్వారా సమగ్ర, సుస్థిరాభివృద్ధి సాధనకు ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ చేపట్టిన మరో మైలురాయిగా ఈ కార్యక్రమం నిలిచింది

### ఓటు చోరీ పై చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి





**మహేశ్వరం, అక్టోబర్ 05,(ప్రజా జ్యోతి)** ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ గౌడ్ ఆదేశాల మేరకు,ఓటు చోరీ పై చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశమంలో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అపహాస్యం చేస్తూ ఓటును చోరీపై ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓటు హక్కు ద్వారా నిజమైన నాయకులుగా గుర్తించబడతారని అటువంటి ఓటును సరైన విధంగా ఉపయోగించకుండా ఓటర్ల జాబితాలో తప్పులుగా, అక్రమాలకు పాల్పడి రాజ్యాంగాన్ని కూని చేస్తున్న బీజేపీ పార్టీపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని అన్నారు. ఓట్ చోరీపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ఫలితంగా బీహార్ లో ఎన్నికల కమిషన్ పోలింగ్ లో మార్పులు చేర్పులు చేసిందని అన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికలలో అన్ని రాష్ట్రాలలో కూడా ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టం చేసి పోలింగ్,ఓట్ల సవరణను సరిదిద్దెల చర్యలు తీసుకునేంతవరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం సంతకాల సేకరణ చేసి ప్రతి డివిజన్లో కనీసం 100 కు తక్కువ కాకుండా ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, విచార్ విభాగ్ ఏఐసీసీ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘువేందర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్, బంగారి అశోక్, పెద్దబావి బాబు, ఇక్కే శ్రీనివాస్, మసూద్, గిరి ముదిరాజ్, భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దిశ నిర్దేశం

### - కాంగ్రెస్ బాకీ పత్రంను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి



**పరిగి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :** స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కుల్కచర్ల, చౌడపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కి, ప్రజల జీవితాలతో ఆడుకుంటుంది అని, కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో, ఓటుతో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా వున్నారని అన్నారు. బిఆర్ఎస్ అత్యధిక స్థానాలు పరిగి నియోజకవర్గంలో గెలవబోతుందని అని తెలిపారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు అందరూ,కలిసి కట్టుగా బిఆర్ఎస్ పార్టీ బలాపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## జన్యు సంబంధిత వ్యాధి గా గుర్తింపు

**బొంరాస్ పెట్ అక్టోబర్ 6 ప్రజాజ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని వడిచెర్ల ఊరికి తండా కు చెందిన జగన్ ను డిహెచ్ఎంఓ డాక్టర్ రవీందర్ యాదవ్ పిహెచ్సి బొంరాస్ పెట్ కేంద్రంలో సోమవారం కేసును పరిశీలించారు. ఆయన నాడీ సంబంధిత రుగ్మత (సెరిబ్రల్ అట్రోఫీ మరియు మూర్ఛ)తో బాధపడుతున్నారని, నివేదికలను ధృవీకరించారు. ఆయన ఆరోగ్య రికార్డులను ధృవీకరించిన తర్వాత, ఇది అరుదైన ఆటోసోమల్ రిసెసివ్ జన్యు వ్యాధిగా గుర్తించబడింది. మరియు స్థిరమైన ఫాలోఅప్‌లు మరియు సరైన నిర్వహణ అవసరం, నియోనాటాలజిస్ట్ మరియు పీడియాట్రిషియన్‌లతో తదుపరి మూల్యాంకనాలు అవసరం అని తెలిపారు. ఈ వ్యాధి చాలా అరుదుగా కొంతమందికి సంభవిస్తుంది అని బాధిత కుటుంబానికి ప్రభుత్వపరమైన కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ హేమంత్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను పోలీస్ స్టేషన్లో పెట్టడం దుర్మార్గం

**– రైతుల అంగీకారంతో భూ సేకరణ చేయండి**
**– ఇష్టానుసారంగా భూములు లాక్కుంటే సహించేది లేదు**
**– అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయండి**
**– రైతులకు మద్దతు తెలిపి ఎస్పీతో ఫోన్లో మాట్లాడిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి,అక్టోబర్06( ప్రజా జ్యోతి):** రైతులను పోలీస్ స్టేషన్లో పెట్టి అక్రమంగా భూసేకరణ చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగదని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం అక్రమంగా అరెస్టు చేసి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించిన త్రిపుల్ ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) బాధిత రైతులను పరామర్శించి రైతులను వెంటనే విడుదల చేయాలని జిల్లా ఎస్పీ తో మాట్లాడారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పరిస్థితిని వివరించి రైతులకు భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు వారి ప్రజాప్రతినిధులను కలిసి, తమ బాధలు వివరించుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందని అన్నారు. రైతుల నిర్భంధాలతో భూసేకరణ చేయడం తగదని అధికారాన్ని అడ్డం పెట్టుకొని తప్పులతో జీవోలు జారీ చేసి, రైతులను అక్రమంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నించారు. త్రిపుల్ ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) భూసేకరణ అంశంలో రేవంత్ రెడ్డి సొంత అజెండా తో ముందుకు వెళ్తున్నారని. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒరిజినల్ అలైన్‌మెంట్ ప్రకారం రైతుల పూర్తి అంగీకారంతో మాత్రమే భూ సేకరణ జరపాలని అన్నారు. త్రిపుల్ ఆర్ విషయంలో రైతుల హక్కులను కాలరాస్తూ ఇష్టానుసారంగా భూములు లాక్కుంటామంటే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల చేతులకు బేడీలు వేయడం, అన్యాయమని రైతుల పక్షాన నిలబడి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను సైతం అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని విమర్శించారు. ప్రజల పట్ల ఇంత కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఈ రాక్షస ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, నాయకులు భరత్ రెడ్డి, విజయ్ లతో పాటు బిఆర్ఎస్ శ్రేణులు చించల్పేట్, చిట్టి గిద్ద గ్రామ రైతులులి పాల్గొన్నారు.

## సీసీ కంపెనీలో భద్రత లేని ఉద్యోగం

**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఈఎస్ఐ సదుపాయం కల్పించని దుస్థితి**
**-రూ 75 వేల సహాయం చేస్తానన్న కాంట్రాక్టర్**




**తాండూరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం సిసిఐ సిమెంట్ కర్మగార ంలో ఆదివారం రాత్రి సమయంలో (సి, షిఫ్ట్ ) లో ఔట్సోర్సింగ్ కింద పనిచేస్తున్న కార్మికు డు ఖాజా అనే వ్యక్తి సిమెంటు ప్యాకింగ్ ప్లాంట్ వద్ద హెల్పర్ గా విధులు నిర్వహించగా అదనంగా మరో విభాగం సిమెంట్ తయారికి మెటీరియల్స్ సరఫరా చేసే విభాగం బకిటె లెట ర్ అనే యూనిటీ వద్ద వర్షంతో నీళ్లు నిండిపోడం గమనించిన కాంట్రాక్టర్ మృతుడు ఖాజా అనే కార్మికుడిని తీసుకెళ్లి రాత్రంతా నీటిలో పనిచేయడం మూలంగానే కాళ్లు చేతులు పని చేయకుండా సచ్చుపడిపోయాయని తోటి కార్మికులు ఆందోళనకు దిగారు. ఇంత జరిగినా కూడా ఆసుపత్రికి తరలించడం కోసం అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కంపెనీ అధికారులను విన్నవిచ్చిన కూడ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ ఇంచార్జి జీఎం అమిత్ర్ంజన్ కావాలని కార్మికుడిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ ను ఇవ్వడం కోసం తిరస్క రించారని తోటి కార్మికులు గుర్తు చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే కార్మి కుడికి సకాలంలో వైద్యం అందక హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో మృతి చెందా డని కార్మికులు చెప్పారు. హైదరాబాదు నుండి తీసుకువచ్చిన మృతుడు ఖాజా శవంతో కంపెనీ ముందు నిరసన తెలిపామని ఔట్సోర్సింగ్ కార్మికులు చెప్పారు. అదేవిధంగా హైదరాబాదులోని ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్ళగా కార్మికుడికి ఈ ఎస్ఐ సదుపాయం లేదని వైద్యం చేయకపోగా అక్కడి నుండి గాంధీ ఆసుపత్రికి తరలించిన ఫలితం లేదని చెప్పారు. ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుడికి గ్రూప్ ఇన్సూరెన్స్ ఉండడంతో ఏడు లక్షల రూపాయల సహాయం వస్తుందని కంపెనీ ద్వారా ఏమి చేయలేమని కంపెనీ అధికారులు చేతులెత్తేసినట్లు కార్మికులు చెప్పారు. అదేవిధంగా కాంట్రాక్టర్ తనవంతుగా మృతుడి అంత్యక్రియల కోసం రూ 75 వేల రూపాయల సహాయం చేస్తానని రూ 25 వేల రూపాయలు అందజేసినట్లు తోటి కార్మికులు చెప్పారు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రజా ప్రతినిధులు కంపెనీ ప్రతినిధులను నిలదీయడంతో పై విధంగా స్పందించారని చెప్పారు.

# ఎన్నికల విధులు బాధ్యతగా సమన్వయంతో పని చేయాలి



## - ఎన్నికల నిర్వహణలో నోడల్ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం
## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):** ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయ%శీ%గా పని చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబందించి , రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకకు ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధనల పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ కీలకమైనదని అన్నారు. అదనపు కలెక్టర్ నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈసమావేశం లో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , జిల్లా పంచాయతి అధికారి జయసుధ, డి ఆర్ ఓ మంగీలాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర , ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, ఎంపీడీవో లు మండల స్పెషల్ ఆఫీసర్లు, మండలస్థాయి మాస్టర్ ట్రైనర్ లు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను తరలించొద్దు

**ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలి**

**సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్**

**కోడంగల్ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :** మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను లగచర్ల, హక్కింపేట్ కు తరలించడం సరైనది కాదని ప్రభుత్వం వెంటనే తరలించడానికి వెనక్కి తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు, మంగళవారం కొడంగల్ లోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడంగల్ మండలంలోని అప్పాయి పల్లి రైతుల నుండి మెడికల్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే భూ సేకరణ చేయడంతో పాటు దానికి అనుగుణంగా 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేశారు, దానికి తగ్గట్లుగానే ఆస్పత్రి నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు, పాత కోడంగల్ లోని ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నామని శంకుస్థాపన చేసి సంవత్సరం అవుతున్న నత్త నడకన పనులు ప్రారంభించి ఇప్పుడు ఎందుకు తరలిస్తున్నారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు, కొడంగల్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ మండలంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని అనేక ఆశలతో ఎదురు చూస్తున్నారన్నారు, తీసుకొచ్చిన మెడికల్ కళాశాలను, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను తరలించి ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను తొలగించకుండా ఇక్కడే ఉండేటట్లు చూడాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి తరలిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు.




# అధికారులు ఊహాగానాలకు తెరదించాలి

**కొడంగల్ కు కేటాయించిన మెడికల వెటర్నరీ కళాశాల మరియు సమీకృత గురుకుల పాఠశాలలను లగచర్లకు తరలిస్తున్నారని వస్తున్న వార్తలపై ప్రభుత్వం మరియు అధికారులు స్పష్టత ఇవ్వాలి**

**అప్పాయిపల్లి 19 సర్వే నెంబర్ రైతులు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్**



**కొడంగల్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలం అప్పాయిపల్లి మరియు పాత కోడంగల్ గ్రామలలో పేద దళిత,బహుజనుల భూమిని మెడికల్,వెటర్నరీ కళాశాలలు మరియు సమీకృత గురుకుల పాఠశాలల అభివృద్ధి పేరుతో సాగులో ఉన్న భూమి తీసుకుని అంగు,ఆర్భాటాలతో రాజకీయ నాయకులు మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా భూమి పూజ చేసి పని ప్రారంభించిన తర్వాత వీటిని వేరే ప్రాంతాలకు (లగచర్ల, హాకింపేట్)గ్రామాలకు తరలిస్తున్నారని జోరుగా చర్చ మరియు వివిధ పత్రికల్లో వస్తున్న వార్తలకు స్పందిస్తూ అప్పాయిపల్లి 19 సర్వే నెంబర్ రైతులు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాకు ఇస్తామన్నా నష్టపరిహారం, ఉద్యోగాలు ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వకుండానే వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారని వస్తున్న వార్తలు ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుందని దీనిపైన ప్రభుత్వం కానీ అధికారులు కానీ స్పష్టమైన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం!అదే జరిగితే మా భూమిని మాకే ఇవ్వాలి లేదంటే పెద్ద ఎత్తున మరో ఉద్యమాన్ని చేయడానికి సిద్ధమవుతున్నామని హెచ్చరిస్తున్నాం! నియోజకవర్గ కేంద్రంలో పెట్టాల్సిన కోస్గి బస్ డిపో,పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికే కేటాయించారు మళ్లీ మెడికల్, వెటర్నరీ కళాశాల,సమీకృత గురుకుల పాఠశాలలు వేరే వేరే కారణాలతో లగచర్ల, హాకింపేట్ కు తరలిస్తామంటే ఊరుకునేది లేదని కొడంగల్లో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు

